**Registered No. HSE/49.** **[Price: Rs. 0-90 Paise.**

RIGHT TO INFORMATION

# ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART-IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

**No. 9 ] HYDERABAD, FRIDAY, DECEMBER 19, 2014.**

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on the 19th December, 2014.

### L. A. BILL NO. 9 OF 2014.

### A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH VALUE ADDED TAX ACT, 2005.

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Sixty-fifth year of the Republic of India as follows :-

1. (1) This Act may be called the Andhra Pradesh Value Added Tax ( Amendment ) Act, 2014. — Short title and Commencement.

(2) It shall be deemed to have come into force with effect on and from the 25th November, 2014.

B-9 F1

Amendment of Section 20, Act 5 of 2005..

2. In the Andhra Pradesh Value Added Tax Act, 2005 (herein after referred to as Principal Act), in Section 20, in Sub-section (1), for the words "such return or returns", the words "such return or returns, annexure or annexures" shall be substituted.

Insertion of new Section 48-A

3. After Section 48 of the Principal Act, the following new Section shall be inserted namely;

"Requirements of submission of electronically generated declaration

48-A, (1) The owner or person-in-charge of goods vehicles or vessel, entering the territories of the State or leaving the territories of the State shall also submit a declaration in triplicate, either electronically generated or otherwise and containing such particulars of goods, carried in such vehicle or vessel, as the case may be, before the officer-in-charge of the check post or barrier and shall produce the copy of the said declaration, duly verified and returned to him by the said officer, before any authority or authorities as prescribed under Section 48 of the Act, at the time of check of the vehicle en-route.

(2) For carrying out the purpose mentioned in sub-section (1), every carrier of goods, agent of transport company, booking agency or any person by whatever name called, having a place of business in the State of Andhra Pradesh and transporting or clearing or forwarding goods on behalf of a dealer, shall be required to obtain a certificate of registration from the assessing authority of the area in which, it has a principal place of business in the manner, as may be prescribed".

Repeal of Ordinance 4 of 2014

4. The Andhra Pradesh Value Added Tax (Amendment) Ordinance, 2014 is hereby repealed.

## STATEMENT OF OBJECTS AND REASONS

The APVAT Act, 2005 was introduced in the State of Andhra Pradesh w.e.f. 01-04-2005 to levy and collect taxes on sale of goods. Under the existing provisions of the said Act, 2005, it is not feasible to ensure the genuineness of the claims for input tax credits by the VAT Dealers. Further, the quantum of claims for input Tax credits at the time of monthly returns is very huge. Unless the genuineness of these claims is ascretained beyond doubt, there is likely to be loss of revenue on a large Scale. Hence, it has been felt necessary that a specific provision should be incorporated in the A.P. VAT ACT, 2005, requiring the dealers to produce the details of purchases and sales done in calendar month.

Further in order that the scheme under the Act functions properly, it is necessary that there are no wrong claims of input tax by the dealers. Presently, the claims of input tax credit are verified only at the time of audit. Therefore, Government have decided to prescribe annexures to the monthly returns to be filed by the dealers, with invoice wise details of purchases and sales, which facilitate verification of input tax credit claims every month. In order to empower the Government to prescribe such annexures to the return, it is decided to amend subsection (1) of Section 20 of the APVAT Act, 2005 relating to filing of returns.

According to the provisions of the APVAT Act, 2005, transport of any goods by motor vehicles shall be accompanied by waybills prescribed under the Act along with invoice / delivery challans. Verification of the details contained in the way bills and invoices at the check-posts and other places by the officers of the Commercial Taxes Department has become cumbersome and time consuming especially when different goods belonging to multiple dealers are transported in a single vehicle. Therefore, Government have decided to register the transporters and also prescribe a declaration to be filed electronically by the person in-charge of every goods vehicle bringing into or taking out

any goods from the State. Such details furnished by the transporters electronically can be accessed instantly by the officers at the check posts, which drastically reduces the time of verification of the goods vehicles at the check-posts and also captures the data online instatly. Requiring the transporters to register themselves and also submit a declaration electronically and to facilitate the Government to prescribe a formate for such declaration, so as to achieve this object, it is proposed to insert a new Section 48-A in the APVAT Act, 2005. It has therefore become necessary to amend the said Act.

As the Legislature was not then in session, having been prorogued, and it has been decided to give effect to the above decision immediately, the Andhra Pradesh Value Added Tax (Amendment) Ordinance, 2014, (A. P. Ordinance 4 of 2014) was promulgated by the Governor on the 24th November, 2014.

The Bill seeks to replace the said Ordinance.

**YANAMALA RAMAKRISHNUDU,**
*Minister for Finance & Planning,*
*Commercial Taxes, Legislative Affairs.*

## MEMORANDUM UNDER RULE 95 OF THE PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The Andhra Pradesh Value Added Tax (Amendment) Bill, 2014, after it is passed by the State Legislature, may be submitted to Governor for his assent under Article 200 of the Constitution of India.

**YANAMALA RAMAKRISHNUDU,**
*Minister for Finance & Planning,*
*Commercial Taxes, Legislative Affairs.*

**K. SATYANARAYANA RAO,**
*Secretary to State Legislature (I/c).*

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2014 డిశంబరు 19వ తేదీన ప్రవేశపెట్టబడినది

## 2014లోని 9వ శాసనసభ బిల్లు

## ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను చట్టము, 2005ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.

భారత ప్రజారాజ్యపు అరవై ఐదవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన మండలి ఈ క్రింది విధముగా శాసనము చేసినది. :- సంగ్రహనామము మరియు ప్రారంభము

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను (సవరణ) చట్టము, 2014 అని పేర్కొనవచ్చును.

(2) ఇది 2014, నవంబరు, 25వ తేదీన మరియు అప్పటి నుండి అమలులోనికి వచ్చినట్లు భావించవలెను.

2. (ఇందు ఇటు పిమ్మట ప్రధాన చట్టమని పేర్కొనబడు) ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను చట్టము, 2005 లోని 20వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1)లో "అట్టి రిటర్ను లేదా రిటర్నులు" అను పదములకు బదులుగా "అట్టి రిటర్ను లేదా రిటర్నులు, అనుబంధము లేదా అనుబంధములు" అను పదములను ఉంచవలెను. 20వ పరిచ్ఛేదమునకు సవరణ 2005లోని 5వ చట్టము

3. ప్రధాన చట్టపు 48వ పరిచ్ఛేదము తరువాత ఈ క్రింది కొత్త పరిచ్ఛేదమును చొప్పించవలెను. అదేదనగా :- 48-ఏ అను కొత్త పరిచ్ఛేదమును చొప్పించుట.

ఎలక్ట్రానిక్ సాధనముల ద్వారా సృష్టించబడిన రూఢి ప్రకటన సమర్పించవలసిన ఆవశ్యకతలు

"48ఏ. (1) సరుకుల వాహనములు లేదా పడవ యొక్క యజమాని లేదా బాధ్యత వహించు వ్యక్తి, రాష్ట్ర ప్రాదేశిక హద్దులలో ప్రవేశించునపుడు లేదా వాటిని దాటి వెళ్ళునపుడు అట్టి వాహనము లేదా సందర్భానుసారముగా పడవలో తీసుకొని పోబడు అట్టి సరుకుల వివరములు కలిగియున్న ఎలక్ట్రానిక్ సాధనముల ద్వారా సృషించబడిన లేదా ఇతర విధమైన రూఢి ప్రకటన యొక్క మూడు ప్రతులను చెక్ పోస్టు లేదా సుంకపు గేటుకు బాధ్యతగల అధికారికి సమర్పించవలెను. మరియు సదరు అధికారి సరిచూచి అతనికి వాపసు చేయబడిన సదరు రూఢి ప్రకటన నకలును చట్టపు 48వ పరిచ్ఛేదము క్రింద విహితపరచబడిన ఎవరేని ప్రాధికారి లేదా ప్రాధికారులకు మార్గములో వాహనమును తనిఖీ చేయు సమయమున చూపవలెను;

(2) ఉప-పరిచ్ఛేదము (1)లో పేర్కొనబడిన ప్రయోజనమును నెరవేర్చు నిమిత్తము, సరకులను తీసుకొని వెళ్లు ప్రతి వ్యక్తి, రవాణా కంపెనీ యొక్క ఏజెంటు, బుకింగు ఏజెన్సీ లేదా ఏ పేరుతో పిలువబడినప్పటికిని ఎవరేని వ్యక్తి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో వ్యాపార స్థలము కలిగి ఉండి మరియు డీలరు తరపున సరుకులను రవాణా చేస్తున్నపుడు, విడుదల చేస్తున్నపుడు, లేదా పంపుచున్నపుడు, అతనికి ఉన్న ముఖ్య వ్యాపార స్థలము ఉన్న ప్రాంతములోని పన్ను నిర్ధారణ ప్రాధికారి నుండి విహితపరచబడిన రీతిలో రిజిస్ట్రీకరణ ధృవపత్రాన్ని పొందవలసి ఉండును".

2014లోని 4వ అధ్యాదేశము రద్దు

4. ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను (సవరణ) అధ్యాదేశము, 2014ను ఇందుమూలముగా రద్దు చేయడమైనది.

## ఉద్దేశాలు - కారణాలు

సరుకుల అమ్మకముపై పన్నులు విధించి, వసూలు చేయుటకై ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను చట్టము, 2005 ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1-4-2005వ తేదీ నుండి ప్రవేశపెట్టడమైనది. ప్రస్తుతమున్న సదరు చట్టము 2005 యొక్క నిబంధనల క్రింద వ్యాట్ డీలర్లు చేయు ఆవశ్యకాలపై పన్ను జమకు క్లెయిముల వాస్తవికతను ఇదమిద్ధంగా తెలుసుకొనుటకు వీలు కలిగించడం లేదు. అంతేకాక నెలవారీగా రిటర్నులు సమర్పించునపుడు ఆవశ్యకాలపై పన్ను జమ క్లెయిముల పరిమాణం కూడా భారీ మొత్తములో ఉంటున్నది. సదరు క్లెయిముల వాస్తవికతను ఎటువంటి సందేహానికి తావు లేకుండా తెలుసుకుంటేనే తప్ప, లేకపోతే భారీ పరిమాణంలో రెవిన్యూ నష్టం సంభవించే ప్రమాదం ఉంది. అందువలన కేలండరు నెలలో జరిపిన కొనుగోలులు మరియు అమ్మకముల వివరాలను డీలర్ల నుండి పొందుటకు వీలుగా ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను చట్టము, 2005లో నిర్దిష్టమైన నిబంధనను చేర్చుట అవసరమని భావించడమైనది.

అంతేకాక, ఈ చట్టము క్రింది పథకపు కృత్యములను సక్రమంగా నెరవేర్చు నిమిత్తం, డీలర్ల ద్వారా ఆవశ్యకాలపై పన్ను క్లెయిముల విషయములో ఎటువంటి తప్పుడు క్లెయిములు జరుగకుండా జాగ్రత్త వహించవలసిన అవసరము ఉంది. అంతేకాక ప్రస్తుతం ఆవశ్యకాలపై పన్ను జమ క్లెయిములను ఆడిటు సమయంలో మాత్రమే తనిఖీ చేయడం జరుగుతున్నది. అందుచేత కొనుగోలులు మరియు అమ్మకముల ఇన్-వాయిస్‌ల వివరములతోపాటు విహిత పరచబడిన అనుబంధములను డీలర్లు భర్తీ చేసి, నెలవారీ రిటర్నులకు వాటిని జతపరచాలని ప్రభుత్వం నిర్ణయించింది. అలా చేయడం వలన ప్రతినెల జరిగే ఆవశ్యకాలపై పన్ను జమ క్లెయిములను వెంటనే తనిఖీ చేయడానికి వీలవుతుంది. రిటర్నుకు అట్టి అనుబంధమును విహితపరచుటకు ప్రభుత్వమునకు అధికారము నొసగుటకు వీలుగా సదరు విలువ ఆధారిత పన్ను చట్టం, 2005 యొక్క 20వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1)ని సవరించుటకు నిర్ణయించడమైనది.

ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను చట్టము, 2005 యొక్క నిబంధనలను అనుసరించి, మోటారు వాహనముల ద్వారా ఏవేని సరుకులను రవాణా చేయునపుడు ఇన్-వాయిస్ /డెలివరీ చలానులతో పాటు చట్టంలో విహితపరచబడిన వే బిల్లులను కూడా జతపరచవలసి ఉంటుంది. ఒకే వాహనంలో అనేక మంది డీలర్లకు చెందిన వేరు వేరు సరుకులను రవాణా చేయునపుడు చెక్ పోస్టులు మరియు ఇతర చోట్ల, వాణిజ్య పన్నుల శాఖ అధికారులు, వే-బిల్లులను, ఇన్ వాయిస్ వివరములను తనిఖీ చేయునపుడు ఎంతో సమయం వృధా అవుతున్నది. అందుచేత రవాణాదారులను రిజిస్టరు చేయుటకు, రాష్ట్రంలోనికి సరుకులను తీసుకొని వచ్చునపుడు, లేదా

వాటిని రాష్ట్రం వెలుపలికి తీసుకొనిపోవునపుడు సరుకుల రవాణాకు బాధ్యతవహించు ప్రతివ్యక్తి ఎలక్ట్రానిక్ సాధనం ద్వారా విహిత రీతిలో రూఢి ప్రకటన అవసరమని ప్రభుత్వము నిర్ణయించింది. అలా చేయడం వలన చెక్-పోస్టులవద్ద తక్షణమే ఆన్ లైనులో డేటాను తెలుసుకొనుటకు కూడా వీలవుతుంది. దానివలన ఎంతో సమయం కలిసివస్తుంది. కనుక, రవాణాదారు స్వయంగా రిజిస్టరు చేయించుకోవడం మరియు ప్రభుత్వము విహితపరచిన ప్రరూపంలో ప్రకటన సమర్పించడం కూడా ఎంతో ముఖ్యం. ఈ లక్ష్య సాధన కోసం సదరు విలువ ఆధారిత పన్ను చట్టంలో 48-ఏ అను కొత్త పరిచ్ఛేదమును చొప్పించడానికి ప్రతిపాదించబడినది. అందు నిమిత్తము సదరు చట్టాన్ని తగు రీతిగా సవరించాల్సిన అవసరం ఏర్పడింది.

రాష్ట్ర శాసన మండలి అప్పట్లో అధివేశనావసానమై సమావేశంలో లేనందుననూ, పై నిర్ణయమును వెంటనే అమలుపరచాలని నిర్ణయించినందుననూ, గవర్నరు 2014, నవంబరు 24వ తేదీన ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను (సవరణ) అధ్యాదేశము (2014లోని 4వ ఆంధ్రప్రదేశ్ అధ్యాదేశము)ను జారీ చేశారు.

ఈ బిల్లు సదరు అధ్యాదేశముస్థానే ప్రవేశపెట్టుటకు ఉద్దేశించబడినది.

యనమల రామకృష్ణుడు,
ఆర్థిక మరియు ప్రణాళిక,
వాణిజ్య పన్నుల, శాసన వ్యవహారాల
శాఖ మంత్రి

## ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ

ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను (సవరణ) బిల్లు, 2014ను రాష్ట్ర శాసన మండలి ఆమోదించిన పిమ్మట, భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

**యనమల రామకృష్ణుడు,**
ఆర్థిక మరియు ప్రణాళిక,
వాణిజ్య పన్నుల, శాసన వ్యవహారాల
శాఖ మంత్రి

**కె. సత్యనారాయణ రావు,**
రాష్ట్ర శాసనమండలి కార్యదర్శి (ఇన్‌ఛార్జి)

PRINTED AND PUBLISHED BY THE COMMISSIONER OF PRINTING GOVERNMENT OF ANDHRA PRADESH, HYDERABAD.